# భారతీయ రిజర్వు బ్యాంకు

## కేంద్రకార్యాలయం

## బ్యాంకింగ్ కార్యకలాపాలు మరియు అభివృద్ధి విభాగం

## సెంటర్-1, వరల్డ్ ట్రేడ్ సెంటర్

## కఫె పార్డ్, కొలాబ, ముంబాయి - 400 005

డిబిఒడి.సం. డిఐఆర్‌బిసి 104/13.03.00/2000-01

ఏప్రిల్ 19, 2001

చైత్రం 29, (1923) (శా)

## డిపాజిట్లమీద వడ్డీ రేట్లు

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949, సెక్షన్‌లు 21 మరియు 25ఎ ప్రకారం మరియు ఆదేశకం డిబిఒడినం. డిఐఆర్ బిసి. 46/13.03.00/2000-2001, తేది నవంబర్ 4, 2000 నాటి పాక్షిక సవరణ ప్రకారం లభించిన అధికారాలను పురస్కరించుకొని భారతీయ రిజర్వు బ్యాంకు, ప్రజాప్రయోజనం దృష్ట్యా అవసరమనీ, ఉపయోగకరమనీ సంతృప్తి చెందిన మీదట కింది విధంగా ఆదేశించింది.

1. పైన పేర్కొన్న ఆదేశకానికి గల అనుబంధం 1 స్థానంలో సవరించిన అనుబంధాన్ని ఉంచాలి.
2. పైన పేర్కొన్న ఆదేశకం, పేరా గ్రాఫ్ 22 లోని క్లాజు (సి) స్థానంలో కింది విషయంతో సవరించాలి.

"(సి) సీనియర్‌సిటిజన్లకు డిపాజిట్ల పరిమాణంతో నిమిత్తం లేకుండా ప్రత్యేకంగా వర్తించే అధిక మరియు నిర్ణీత వడ్డీ రేట్లు చెల్లించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల విషయంలో తప్ప, బ్యాంకు యొక్క ఏ శాఖలోనైనా ఒకేరోజు మరియు ఒకే తేదీన పరిపక్వం చెందే రూ. 15 లక్షలు మరియు అంతకు మించిన ఒకే టర్మ్ డిపాజిట్లకు వాటి పరిమాణాన్ని బటిీట వడ్డీ రేట్లను చెల్లించడంలో తేడా చూపవచ్చు. వివిధ రకాల వడ్డీరేట్లు ఇవ్వడానికి గల అనుమతి ఈ కింది షరతులకు లోబడి ఉంటుంది.

i . ఒకే పరిపక్వతగల డిపాజిట్లకు వివిధ రకాల వడ్డీరేట్లను ఇవ్వడానికిగల అనుమతి రూ. 15 లక్షలు, అంతకు పైబడిన ఒకే టర్మ్ డిపాజిట్లకు వర్తిస్తుంది. అందువల్ల బ్యాంకులు, రూ. 15

లక్షలు, అంతకు పైబడిన డిపాజిట్లకు ఒకే వడ్డీరేటును లేదా విభిన్న వడ్డీరేట్లకు ఇవ్వవచ్చు. రూ 15 లక్షలకు తక్కువయిన డిపాజిట్లకు ఒకే పరిపక్వత, ఒకేరేటు వర్తిస్తాయి.

ii. భేదాత్మక వడ్డీ చెల్లించే డిపాజిట్లతో సహా డిపాజిట్ల మీద చెల్లించగల వడ్డీరేట్ల షెడ్యూల్‌ను బ్యాంకులు, ముందుగానే వెల్లడించాలి. బ్యాంకు చెల్లించేవడ్డీ, షెడ్యూల్ ప్రకారం ఉండాలి. డిపాజిటర్‌కూ బ్యాంకుకూ మధ్య బేరసారాలకు లోబడి ఉండకూడదు."

3. పైన పేర్కొన్న ఆదేశకంగా, పెరాగ్రాఫ్ 9లోని క్లాజు (1) స్థానంలో కింది అంశాన్ని చేర్చవలసి ఉంటుంది.

"(1) డిపాజిట్ దారు అభ్యర్థనమేరకు, డిపాజిట్ చేసేటప్పుడు అంగీకరించిన కాలం పూర్తికాక ముందే టర్మ్ డిపాజిట్ ఉపసంహరణకు బ్యాంకు అనుమతించవచ్చు. టర్మ్ డిపాజిట్ల అపరిపక్వ ఉపసంహరణకు జరిమానా వడ్డీరేటును నిర్ధారించుకొనే స్వేచ్ఛ బ్యాంకుకు ఉంటుంది. డిపాజిట్ రేటుతో పాటు వర్తించే జరిమానా రేటు గురించి కూడా బ్యాంకు. డిపాజిట్ దారులకు తెలియజేయాలి. అయితే, వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు కాకుండా ఏవైనా సంస్థలు ఉంచిన భారీ డిపాజిట్ల అపరిపక్వ ఉపసంహరణకు నిరాకరించే విచక్షణాధికారం బ్యాంకుకు ఉంటుంది. అయితే, ముందుగానే అంటే డిపాజిట్లను స్వీకరించే సమయంలోనే అపరిపక్వ ఉపసంహరణను నిరాకరించే ఆ విధానాన్ని బ్యాంకు, డిపాజిట్ దారులకు తెలియచేయాలి."

(iv) పేరాగ్రాఫ్ (11)లోని క్లాజు (i) స్థానంలో కింది విషయాన్ని చేర్చాలి.

"(i) బ్యాంకు తన విచక్షణ మేరకు, గడువుమీరిన డిపాజిట్‌ను లేదా అందులో భాగాన్ని నవీకరించవచ్చు. అయితే, గడువు మీరిన కాలం, పరిపక్వతా తేదీ నుంచి నవీకరణ తేదీ వరకు (రెండు రోజులూ కలుపుకొని) 14 రోజులకు మించకూడదు. ఆవిధంగా నవీకరించిన డిపాజిట్ మొత్తం మీద చెల్లించదగిన వడ్డీరేటు, పరిపక్వత తేదీనాడు అమలులో ఉన్న రేట్లకు నవీకరణ కాలానికి సముచితమైన వడ్డీ రేటుగా ఉండాలి. గడువు దాటిన డిపాజిట్‌ల విషయంలో, గడువు తీరిన కాలం 14 రోజులు మించినట్లయితే, డిపాజిట్ ద్వారా గడువు మీరిన డిపాజిట్ మొత్తాన్ని లేదా అందులో భాగాన్ని తాజా టర్మ్ డిపాజిట్‌గా ఉంచదలచుకొన్నట్లయితే, ఆ విధంగా తాజా డిపాజిట్‌లో ఉంచిన మొత్తంమీద గడువుమీరిన కాలానికి సొంత వడ్డీరెట్లను బ్యాంకు నిర్ణయించవచ్చు."

2. ఆ దేశకం డిబిఒడి నం. డిఐఆర్.బిసి. 46/13.03.00/2000-2001 తేది, నవంబర్ 4, 2000 లోని

ఇతర నిబంధనలు మారకుండా ఉంటాయి.

(కె.ఎల్. శెత్రాపాల్)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

అనుబంధం

దేశీయ/సాధారణ ప్రవాస/ప్రవాస

ప్రత్యేక రూపాయ ఖాతాలలో

ఉంచిన డిపాజిట్ల మీద వడ్డీరేటు

| **ఖాతా రకం** | **సంవత్సరానికి శాతం** |
|---|---|
| i. కరెంటు | లేదు |
| ii. సేవింగ్స్ | 4.0 |
| iii. టర్మ్ డిపాజిట్‌లు: | |

| | | |
|---|---|---|
| ఎ. | రూ. 15 లక్షలు అంతకంటె తక్కువ<br>15 రోజులు, అంతకంటె ఎక్కువ | ఉచితం |
| బి. | రూ. 15 లక్షలు, అంతకంటె ఎక్కువ<br>7 రోజులు, అంతకంటె ఎక్కువ | ఉచితం |